# ఫతేపూర్ సిక్రీ



## టి. ఎస్. వెంకటరత్నం

ఇంక మళ్ళీ ఆదివారం వారం రోజుల దాకా రాదు. నిన్నంతా వస్తే. ఈ వేళన్నా కాస్త ఫెళ్ళున ఎండ కాసింది, అదే చాలనుకున్నాడు. లేని ఓపిక తెచ్చుకుని మూడు మైళ్ళ దూరం నుంచి నీళ్ళు మోసుకు తెచ్చుకున్నాడు. ఇంత కష్టమూ పడితే 'ఇక్కడ నీళ్ళు అమ్ముకుని కూడా బతుకుతారు' అని వ్యంగ్యంగా, అసహ్యంగా చూస్తూ తూయింగమ్‌ని నములుకుంటూ పోతున్నారు రకరకాల బట్టల మనుషులు, రకరకాలుగా బట్ట ల్లేని మనుషులు.

కాకికూడా వాళ్ళకేసే చూస్తూంది. ఎవరన్నా రెండు గ్లాసులు తాగితే దానికీ ఒక గుక్కెడు మిగలకపోవని తెలుసు.

రాజుకి ఇప్పుడు ఆకలి తెలియటం లేదు. కొత్తగా దాహం మొదలైంది.

ఇంకా ఒక్క ఆసామీకూడా బోణీ చేయలేదు. కుండెడు నీళ్ళూ ముందున్నాయి. దేవుడు చల్లగా చూస్తే ఒక్కో గ్లాసు నీళ్ళూ ఒక్కో అయిదు పైసలు రాజు ముందు రాల్చవచ్చు. మూడు రూపాయలదాకా రావచ్చు. కాదూ కూడదూ అంటే ఒక్కో మనిషీ రెండేసి గ్లాసులు తాగినా రూపాయిన్నరకి తగ్గదు. రాజు ఎలా తాగగలడు ఆ నీళ్ళు?

అక్బరైతే మరి పాదుషా కనక తనకి దాహం వేసేసరికి ఆగ్రాలో ఒక కోట కట్టించేసి ఈ కోటని వదిలేశాడు. రాజు దాహంగా ఉందని నీళ్ళు తాగేస్తే ఆకలి తీరేదెలా? త నొక్కడిదే కాదు. పాపం, పిచ్చిది అక్కకూడా ఉంది. రేగి పళ్ళూ, ఉసిరికాయలూ, నేరేడు పళ్ళూ... ఏవి దొరికితే అవి ఏరుకొచ్చి దివాన్‌ఖాన్ దగ్గర కూర్చుందంటే ఇంక ఢోకా ఉండదు. కాని, ఇది ఎందుకూ కొరగాని కాలమై పోయింది.

పటేల్ కోట బురుజుపైన గోచీతో నించుని అరుస్తున్నాడు, 'రండి రండి. అందరూ కలిసి మూడు రూపాయలు ఇవ్వండి చాలు, దూకుతానంటూ. వాడికి నూరు అడుగులు కింద పెద్ద కందకం ఉంది. అందులో దూకటమే వాడి జీవనోపాధి. వాడు అంత ఎత్తునించి అంత లోతు నీళ్ళలోకి దూకి కూడా ఎలా చావకుండా ఉంటాడన్నది అందరి వినోదం. ఆ నీళ్ళే మంచివై ఉంటే రాజు లాంటి వాళ్ళ గతి ఏమయ్యేదో? మళ్ళీ నవ్వొచ్చింది రాజుకి. ఆ నీళ్ళే మంచివై ఉంటే ఆగ్రాలో ఇంకొక కోట ఉండేది కాదు. తాజ్‌మహల్‌కూడా షాజహాన్ ఇక్కడే కట్టేవాడేమో? అలాగైతే రాజు తాజ్‌మహల్ని చూడగలిగేవాడు. అసలు ఈ వెర్రి మనుషులంతా ఈ పాత ఇళ్ళు చూడ్డానికి ఎందుకు వస్తారో రాజుకి అర్థం కాదు. కాని, దేవుడు మనుషులకి ఇలాంటి వెర్రి ఇవ్వటం వల్లనే కదా తన లాంటి వాళ్ళు బతకగలుగుతున్నారని సర్ది చెప్పుకుంటాడు.

బులంద్ దర్వాజా దగ్గరున్న పెద్ద మనుషులు పటేల్‌తో ఎలుగెత్తి బేరమాడుతున్నారు. అర్ధరూపాయి కన్న ఎక్కువ ఇవ్వరుట. పటేల్ దూకేశాడు దభీమని. ఆయాసంతో రొప్పుతూ నీళ్ల లోంచి ఈదుకుంటూ వస్తున్నాడు. కేరింతలు. ఈ జనతకి అదొక తమాషా. చెరో నయాపైసా వేస్తే వచ్చేసే తమాషా. ఎవరో అంటున్నారు, పావలా చెప్ప వలసిందీ, అర్ధరూపాయి చాలా ఎక్కువేమో అని. అంతా ఒప్పుకున్నారు. తమ అవివేకానికి చింతిస్తూ కదిలిపోతున్నారు. వాళ్లలో ఒక్కళ్లకీ దాహంగా లేదు. ఒక్కళ్లకీ తా నిచ్చే మంచినీళ్ళు అక్కర్లేదూ? విచిత్రం. వాళ్లకి దాహమైతేనే తనకి భుక్తి. వాళ్లకి దాహం కాదు. తన నోరే నీళ్ళన్నీ తాగేయా లన్నంత పొడిగా ఉంది.

తోడుగా ఈ కాకి ఒకటి!

రాజుకి నోరే కాదు, ఒళ్లంతా ఎండి పోయినట్లుయింది. కడుపులో మంట గుండెల్లోకి చేరింది. ఈ వేళ ఎవరూ మంచినీళ్ళు అడక్కపోతే తనకి ఈ వేళ్టికి దేవుడు లేనట్లే. కందకం ఎండి పోతే పటేల్‌కీ ఉండదు. మరి, తనకి దేవుడు లేనప్పుడు ఈ కాకికీ, అక్కకీ కూడా లేనట్లేగా. ఏమిటి, ఆలోచనలు ఇలా పోతున్నాయి? పిచ్చిగా జుట్టు బరుక్కుంటూ నవ్వుకున్నాడు రాజు.

తిండి దొరకనప్పుడూ, నీళ్లు దొరకనప్పుడూ మొరపెట్టుకోవాలన్నా, తిట్టుకోవాలన్నా దేవుడు తప్ప ఇంకెవరూ దొరకరు.

కాకి కావ్ మంది. ఆలోచనల నుంచి బయటపడ్డాడు రాజు. ఎవరో ఛిస్తీ దర్గా నుంచి వస్తున్నారు.

"బాబూజీ, చల్లగా మంచినీళ్ళు తాగి వెళ్లండి. మనిషికి కేవలం అయిదు పైసాలు. చల్లటి మంచినీళ్ళు..."

అరుస్తూంటే గొంతు మరీ ఎండి పోతూంది. కాని, తప్పదు.

"రండి, బాబూ, రండి, రండి."


కాకికూడా ఆహ్వానిస్తున్నట్లు రెండడుగులు వెనక్కి వేసింది. ఆశగా ముక్కును టాకిస్తూంది.

ఎవరో ఇద్దరు మొహమాటానికి వస్తున్నట్లు వచ్చారు రాజు వైపు.

"ఏరా, గ్లాసులెక్కా, మనుషులెక్కా?"

"తాగండి, బాబూ, ఎన్ని గ్లాసులైనా తాగండి. మీ గొంతు చల్లబడేదాకా

రు. 15/- లకొనే రేడియో



మా క్రొత్త స్కీము క్రింద పెరు బ్యాటరీ సెల్సుతో పనిచేసే పీడి యం వేవ్ ట్రాన్సి స్టర్ పొందగలరు. జపాను ఉత్పత్తి చేయబడినది. బ్యాటరీలు కావాలంటే వ్రాయండి. పోస్టేజి రు. 3/- వి. పి. పార్సెలు కొరకు వ్రాయండి. ఆమోదించబడిపోతే వెల వాపసు చెయ్యబడగలదు.

**BUNTY RADIOS**
**Durgiana. Amritsar**

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము



దిగులు పడవద్దు. దేహపుష్టి, నరముల బలహీనత యవ్వన శక్తిని గురించి, ఉబ్బసము (దమ్ము) కుష్ఠు, బొల్లి, చర్మ వ్యాధులు కడుపులో నొప్పి, చెవుడు మొదలగు వాటికి నమ్మకంగా చికిత్స చేయ బడును. మాకు వ్రాయండి.

శ్రీ బాలాజీ వైద్యశాల.

డా.పి. కుమారస్వామిదేవర, టి.బి.రోడ్డు, ఫోన్ 551, తెనాలి. బ్రాంచి: 9. డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

suvarna

రేజర్‌వల్ల కలిగే చర్మగాట్లు, సరిగా తెగని రోమ మోదువల్ల అవమానం భరించండి లేక...



ఎన్ ఫ్రెంచ్
హెయిర్ రిమూవర్ వాడి
చర్మాన్ని పట్టులా కోమలంగా ఉంచుకోండి

క్షౌరమా?—అది కేవలం పురుషుల కోసం! క్షౌరం వల్ల చర్మం మీద గంట్లు పడటమే కాకుండా రోమములు దట్టంగా దుబ్బులా తిరిగి పెరుగుతాయి. ఎంత ఘోరం! దానికి బదులు కోమలాంగుల సుకుమారమైన పద్ధతిలో రోమములను క్రీముతో తీసి వేయండి. మృదువైన ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్‌ను రాయండి. కొంత సేపు ఆగండి, తరువాత దానిని అనవసరమైన రోమములతో సహా తుడిచి వేయండి. అది చర్మం అడుగున పని చేసి చర్మాన్ని వారాల తరబడి పట్టువలె—నున్నగా ఉంచుతుంది. ఎంత లావణ్యమైన పద్ధతి! ఓ లాగానే!! కనుక క్షౌరాన్ని మానండి. ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడండి.



ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్
అనవసరమైన రోమముల నుండి విముక్తికి వాంఛనీయమైన క్రీమ్




రెండు సైజులలో లభించును 40 గ్రా. & 75 గ్రా.

Licensed User of TM Geoffrey Manners & Co. Ltd.

HI HR 152 Tel


హాయిగా తాగండి. ఇద్దరు బాబులకీ పది పైసలు." సంభ్రమంగా రెండు గ్లాసులు నింపి వాళ్ళ చేతులకి అందించాడు.

కాని, వాళ్ళు ఇంకా తీసుకోలేదు.

"భాయ్! చిన్న పోటీ. మనిద్దరిలో ఎవరు ఎక్కువ గ్లాసులు తాగగలమో పందెం వేసుకుందాం. ఓకే?"

ఠీక్ అంటే ఠీక్ అనుకున్నారు. గెలిచినవాడికి ఓడినవాడు రాత్రి క్లబ్‌లో 'మజా' ఏర్పాటు చేయాలట!

రాజా కొయ్యబారిపోయాడు.

వాళ్ళు కుండలో గ్లాసులు ముంచుకుని హడావిడిగా, కంగారుగా తాగుతున్నారు. రొప్పుతూ తాగుతున్నారు. దాహం లేకుండా తాగుతున్నారు.

రాజుకు వారించే స్పృహ కూడా లేదు. అలాగే గుడ్లప్పగించి చూస్తున్నాడు. వాళ్ళు కష్టంగా, ఇబ్బందిగా విషం తాగినట్లు నీళ్ళు, చల్లటి మంచి నీళ్ళు తాగుతూంటే అలాగే గుడ్లప్పగించి చూస్తున్నాడు.

నీళ్ళు కింద ఒలుకుతున్నాయి. వాళ్ళు గాభరాగా ముంచి తీస్తూంటే చిందుతున్నాయి. ఆయాసంగా వాళ్ళు కక్కుతూంటే కిందికి కారుతున్నాయి. అవి కాకి నోటికి అంకటం లేదు. దాని రెక్కల్ని మాత్రం తడి చేస్తున్నాయి.

వాళ్ళు గ్లాసులు కింద పెడితే ... వాటిలో నీళ్ళు మిగిలితే ... అవే అశ దానికి పోయినట్లుంది. నోరు తెరుచుకుని నేలమీదే తల పైకెత్తి తిరుగుతూంది.

కుండ వంచి గ్లాసులో పోసుకుని మరీ ఖాళీ చేశాడు ఒకడు.

రెండు అయిదు పైసల బిళ్ళలు రాజా మొహాన పడ్డాయి.

రాజా కిప్పుడు దాహంగా లేదు.

కాకి రాజా చుట్టూ తిరుగుతూంది. కుండ ఖాళీ అని నమ్మటం లేదు.

రాజా మట్టిబెడ్డలు విసురుతూ తరుముతున్నాడు.

* * *

టూరిస్టులకి గైడ్ వివరిస్తున్నాడు.

"ఈ చలువ రాతి సింహాసనాల మీద పాదుషాలు జూదం ఆడుకునేవారు. ఆ మధ్యన ఉన్న గళ్ళమీద యువతులు ఆటకు అనుగుణంగా నృత్యం చేస్తూ పావులుగా ఉండేవారు.

వారే పణంగా ఆట సాగేది."

ఫతేపూర్ సిక్రీలో ఆ నాటి మొగలాయీ దర్బారు వైభవం ఛాయలు వ్యక్తుల మనస్తత్వాలలో కూడా ఇప్పటికీ దర్శిస్తూనే ఉన్నాయి. ★